www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 17, ఏప్రిల్ 2025 పేజీలు: 04



## ఎర్రబెల్లి.. చిల్లర రాజకీయాలు మానుకో..

- సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి
- పాలకుర్తి-చెన్నూరు రిజర్వాయర్ మీద చర్చకు మీరు సిద్ధమా?
- దయాకర్ రావుకు సవాల్ విసిరిన యశస్విని రెడ్డి
- పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- మీడియా సమావేశంలో ఎర్రబెల్లిపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

### ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఫైర్

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 16 :

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిలు ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.450కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మిగతా 2లో..







## ఎస్ఎల్‌బీసీలో మట్టి, రాళ్లు తొలగించే ప్రక్రియ వేగవంతం

- ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఆర్.భరత్)-ఏప్రిల్ 16:

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్‌డిఆర్‌ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, హైడ్రా, అధికారులు,సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి. అనంతరం మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలను చేపడుతున్నట్లు, సహాయక చర్యలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిగతా 2లో..




## పరిశుభ్రమైన నీటితో ఆరోగ్యం



- పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి
- "కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్' సహకారంతో పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ
- ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

2లో..



# ఎర్రబెల్లి.. చిల్లర రాజకీయాలు మానుకో..

(మొదటిపేజీ తరువాయి..)

పాలకుర్తిలోని 50పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, రాయపర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామని చెప్పారు. పెద్ద వంగరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటం వల్ల, వాటికి స్వంత భవనాల నిర్మాణంకు త్వర లో శంకుస్థాపన చేస్తామని వివరించారు.తమ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసే రోజులు త్వరలోనే వస్తాయని చెబుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దే శించి ఘాటుగా విమర్శించారు. "ఇన్ని రోజులు ఏం అభి వృద్ధి చేశావో చెప్పాల్సిన అవసరం లేదు, నేను అభివృద్ధి చేసి చూపిస్తా," అంటూ విరుచుకుపడ్డారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల పనులను తన హయంలోనే పూర్తిచేస్తానని తెలిపారు. పైగా, రిజర్వా యర్ అంశంపై మరోసారి చర్చకు సిద్ధంగా ఉన్నానని, దయాకర్ రావు సిద్ధంగా ఉంటే ముందుకురావాలని సవాల్ విసిరారు.తన నియోజకవర్గ అభివృద్ధే తన కర్తవ్యం అని స్పష్టం చేసిన ఆమె, "మా కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది," అని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాక, పాలకుర్తి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. సన్న బియ్యం విషయంలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని వెల్లడించారు. "పార్టీ కాదు, అర్హతతోనే ప్రజలు ఎన్నుకుంటారు," అని స్పష్టం చేశారు.







# పరిశుభ్రమైన నీటితో ఆరోగ్యం

- పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి
- "కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్' సహకారంతో పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ
- ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఏప్రిల్ 16:**

బుధవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ..మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గల సావిత్రి భాయి ఓ స్పూర్తిదాయకం, అని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు, పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండగలుగుతారు, పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే, ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుంది. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మనందరం సహకరించాలి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకోవడం ఎంతో గర్వకారణం. ఆమె చూపిన మార్గం యువతకు ఎంతో దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠ శాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎస్ఎల్‌బీసీలో మట్టి, రాళ్లు తొలగించే ప్రక్రియ వేగవంతం

(మొదటిపేజీ తరువాయి..)

యంత్రాల ద్వారా,టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన అధికారుల సూచనలు, సలహాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ లోపల ప్రమాదం జరిగిన రోజు నుండి నిర్విరామంగా టన్నెల్ లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని,ఇంకా 50 మీటర్ల పొడవు,3, మీటర్ల ఎత్తు మేర సహాయక చర్యలు చేపట్టాలని తెలియజేశారు. సొరంగం లోపల ఎస్కావేటర్లు, బాబ్ క్యాట్లు,పెద్ద పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు, కత్తిరించిన టిబిఎం భాగాలను లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి పంపుతున్నట్లు తెలిపారు.డి వాటరింగ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ,ఎప్పటికప్పుడు టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు.






# చలించిన హృదయం.. అందించెను దాతృత్వం

**- రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత**

**- కుటుంబ పెద్ద ఇంటికే పరిమితమవటంతో ఆర్థికంగా నలిగిన కుటుంబం..**

**- ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు.. మానవత్వం చాటుకున్న ఎస్సై సతీష్**



నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 16 మరిపెడ

రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు.. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు.. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి. ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్త వద్దకు చూసుకోవాలిగా పరిస్థితి. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నరేష్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నరేష్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.



# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 16

తొర్రూర్ మండలంలోని కంటాయపాలెం గ్రామంలో బుధవారం రోజున కల్లుగీత కార్మికుడైన పల్లె యాకన్న వృత్తిలో భాగంగా కళ్ళు తీయడానికి ఉదయం 7 గంటలకు తాటిచెట్టుపైకి ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అక్కడి డాక్టర్లు వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని మెరుగైన వైద్యం కోసం వేరే హాస్పటల్ కు తీసుకెళ్లాలని సూచించగా హన్మకొండ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. డాక్టర్లు పర్యవేక్షించి యాకన్నకు కాలు తో పాటు వెన్నెముక విరిగి తలకు చాతిలో తీవ్ర గాయాలు కాగా శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక రిలే దీక్షలకు వ్యాపార వర్గాల మద్దతు..

**చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 16

తొర్రూర్ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా విచ్చేసి ఈ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు. బుధవారం అమరవీరుల స్తూపం దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను తొర్రూరు వ్యాపార వర్గాలు సందర్శించి ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడు తూ...తొర్రూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కానీ సౌకర్యాలు గాని లేకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు.గత ప్రభుత్వంలోనే మంజూరైన వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబా టులో కాకుండా దూరంగా నిర్మించే ఆలోచనలను విరమించుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే తొర్రూరు పశు వుల సంతలో ఆసుపత్రి నిర్మాణం చేపడితే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు.తొర్రూర్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏటీవో కార్యాలయం ఫైర్ స్టేషన్ ను వెంటనే ఏర్పాటు



చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదికకు వారు అభినందనలు తెలిపారు. ఈ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికైనా తొర్రూరు పట్టణ%శీ% వ్యాపార వర్గాల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు,చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి హీరదర్,సిహెచ్ శ్రీనివాస్, తోట శ్రీనివాస్, సత్యనారా యణ, జయప్రకాశ్, చక్రపాణి, బిజ్జాల వెంకటరమణ, అమరేందర్, వనమాల ప్రకాష్, మరియు బీఎస్పీ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు..

ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, సురేష్ బాబు మద్దతు తెలియజేశారు.తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు,కో కన్వీనర్లు బొల్లం అశోక్, కొత్తపల్లి రవి, ఊడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు, ఎండి యాకుబ్, ముంజపెల్లి వీరన్న, బందు మహేందర్ ,లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, మల్లయ్య,చింతల నవీన్, వల్లపు సాయిలు, ఎల్లయ్య పాల్గొన్నారు..



# విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**-కండువాలు కప్పి పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**-ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులతో కలిసి ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి మెడలో కండువా వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ పునః ప్రతిష్టకు ఎమ్మెల్యే మేఘారెడ్డి మూడున్నర లక్షల భారీ ఆర్థిక సాయం అంద చేయడంతో ఆలయ కమిటీ సభ్యులతో పాటు 4వ వార్డుకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రముఖ బిల్డర్ తిరుమల మహేష్ లక్ష నగదును అందజేశారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న హోమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తూకాల్లో మోసాలు వద్దు

**-రైతులను మోసగిస్తే చర్యలు తప్పవు**

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



తూకాల్లో మోసాలు వద్దని రైతులను మోసగిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరించారు. బుధవారం పెద్దమందడి మండలంలోని మణిగిల్ల, జగత్ పల్లి, అల్వాల, దొడగుంటపల్లి, చిన్న మందడి, వీరాయపల్లి, జంగమయ్య పల్లి గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా తేమ ఉన్న రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కొమ్ము వెంకటస్వామి, రమేష్ గౌడ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బాల చంద్రయ్య, సాక వెంకటయ్య, రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, సాయి భార్గవి రాజశేఖర్, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి రాజకీయ సన్యాసం వట్టి బూటకం మాటలు

## 100 పడకల ఆసుపత్రిపై దయాకర్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 16



రాజకీయ సన్యాసం తీసుకుంటానని పదేపదే ప్రకటించడం.. మాట మార్చడం మాజీ మంత్రి దయాకర్ రావుకు అలవాటుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ పై దయాకర్ రావు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి మినీ ట్యాంక్ బండ్,ఆస్పత్రిని నిర్మించకుండా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎర్రబెల్లి పగటి కలలు కంటున్నాడని,ఆయన కలలు కల్లలు గానే మిగిలిపోతాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కౌన్సిలర్ స్థానం కూడా గెలవదని,చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదన్నారు.తొర్రూరు ఎంపీపీ, జడ్పీటిసి స్థానాలతో పాటు సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, దయాకర్ రావు ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని, అభద్రతాభావంతో అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాడన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ వికాసం పథకం ద్వారా పేదలకు లబ్ధి అందే విధంగా కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావు లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మానుకోకపోతే పాలకుర్తి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,దొంగరి శంకర్, రాజేష్ నాయక్, ముద్దం మహబూబ్ రెడ్డి,మిత్తింటి హరీష్, లాక్య నాయక్,సహదేవ్, చిదిరాల రవి, చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,హపావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయాన హెచ్చరిక.. సాయంత్రానికి సాగునీరు విడుదల



## -రాచాల దెబ్బకు దిగివచ్చిన అధికార యంత్రాంగం

## -రాచాలకు రైతుల హర్షాతిరేకాలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



జూరాల నుంచి పంట పొలాలకు సాగునీరు విడుదల చేయకుంటే నేడు (గురువారం) రైతులతో కలిసి దీక్ష చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హుటాహుటిన సాయంత్రానికే సాగునీటిని విడుదల చేశారు. జూరాల ఎడమ కాలువ నుంచి సాగునీరు విడుదల కాకపోవడంతో.. దాదాపుగా 65 వేల ఎకరాలలో సాగు చేసిన పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జూరాల వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించినా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడంతో బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ రాచాల యుగంధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన బుధవారం జూరాలకు చేరుకొని రైతులతో మాట్లాడి ఆత్మకూరు రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. వర్షాలు పుష్కలంగా కురిశాయి, వరదలు పెద్ద ఎత్తున వచ్చాయి.. నీటిని చెరువులు, కుంటలలో నిలువ చేసుకోవడంలో ఎక్కడ పొరపాట్లు జరిగాయి..? రైతులు ఆందోళన చేస్తుంటే ఈ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు అంటూ యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి,

ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడితే జూరాలకు నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయడానికి అంగీకరించారని మీడియాకు చెప్పారు. కానీ ఇప్పటివరకు కర్ణాటక ప్రభుత్వం కేవలం ఒక టీఎంసీ నీటిని విడుదల చేయగా.. జూరాలకు చేరింది అర టీఎంసీ మాత్రమేనని యుగంధర్ గౌడ్ తెలిపారు.పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక రైతులు ఆందోళన చేస్తుంటే., ప్రజా ప్రతినిధులు సంబరాలు జరుపుకుంటూ, పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు.

బుదవారం సాయంత్రం వరకు జూరాల నుంచి సాగునీటిని విడుదల చేయకుంటే ఈనెల 17న జూరాల వద్ద రైతులతో కలిసి దీక్ష చేపడతానని, నీటిని వదిలేవరకు అక్కడే కూర్చుంటానని ఆయన హెచ్చరించారు.

రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరికతో స్పందించిన ఎమ్మెల్యే, అధికారులు హుటాహుటిన జూరాల చేరుకుని నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మ్యాదరి రాజు, రైతులు విజయ్ శ్రీను, తిరుపతయ్య, వెంకటయ్య, గుంటిపల్లి రాములు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం వేలం వేస్తాం

## -అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లాలో విజిలెన్స్, టాస్క్ ఫోర్స్, పౌరసరఫరాల శాఖ అధికారులచే జప్తు చేయబడిన బియ్యాన్ని ఈనెల 25న తమ కార్యాలయంలో వేలం వేస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన బియ్యం ఎగుమతి దారులు తమ ఎగుమతి లైసెన్స్ తో వచ్చి పదివేల డిమాండ్ డ్రాఫ్ట్ తీసి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. జప్తు చేసిన బియ్యం నిల్వలు 994.30 క్వింటాళ్లు మదనాపురం గోదాంలో నిల్వ ఉంచినట్లు ఆయన తెలిపారు. 27 అక్టోబర్ 2022 ప్రకారం రైస్ మిల్లర్లు, రేషన్ డీలర్లు, బియ్యం వ్యాపారస్తులు, నిత్యావసర వస్తువుల చట్టంలోని కేసులు ఉన్నవారు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని తెలిపారు. వేలం పాటలు సరుకు దక్కించుకున్న వారు వెంటనే మొత్తం డబ్బులు చెల్లించి 48 గంటల్లో గోదాము నుంచి సరుకును తరలించాలని సూచించారు.

# భూభారతి పోర్టల్ అవగాహనకు నేడు కలెక్టర్ రాక

## -వ్యవసాయ అధికారి సైదులు యాదవ్

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ పై నేడు పెద్దమందడి రైతువేదికలో నిర్వహించే అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే అవగాహన సదస్సుకు మండలంలోని ఆయా గ్రామాల రైతులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పెద్ద మొత్తంలో హాజరై సమస్యలు, సందేహాలు నివృత్తి చేసుకొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన చిన్నన్న

## -రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకు అనుగుణంగా వైద్యులు ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరారు. రికార్డులు పరిశీలించిన తర్వాత వార్డులు సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉచిత శుద్ధ జలాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎత్తం చరణ్, జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.